
నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 08 మార్చి 2025 | పేజీలు 8

2లో

## డ్రైను కాలువల్లో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టండి



కమిషనర్ సూర్యతేజ

---

### అన్నదాతలకు అండగా..

## వైఎస్ఆర్ జెండా



**రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి**

**వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు**

*విడవలూరు, మేజర్‌న్యూస్ :*

వైఎస్ఆర్‌సీపీ రైతులకు అండగా నిలబడుతుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు అన్నారు. రాజుపాలెం వీసీఆర్ అతిథి గృహంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10న సోమవారం రైతులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విడవలూరు గ్రామంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నియోజకవర్గంలో ఉన్న రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడిచినా.. చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదని ఆరోపించారు. చంద్రబాబుని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని పేర్కొన్నారు. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబు నాయుడైతే.. వ్యవసాయం పండుగ అని నిరూపించిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో

-మిగతా 2లో

---

### నేతన్నల కోసం

## టెక్స్‌టైల్ పార్క్ నిర్మించండి



- ఆరోగ్య బీమా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీలను త్వరలో అమలు చేస్తాం : మంత్రి ప్రకటన
- చేనేతలకు మినీ చేనేత క్లస్టర్ సాధించిన ఎంపీకి ధన్యవాదాలు
- ముడి సరుకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించి చేనేతలను ఆదుకోండి
- మంగళగిరి తరహా 'వీవర్స్‌శాల' ఏర్పాటు చేయండి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



*నెల్లూరు, మేజర్‌న్యూస్ :*

సుప్రసిద్ధ పాటూరు జరీ చీరలు తయారఅయ్యే కోవూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడం భగవత్ సంకల్పమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి శుక్రవారం ఆమె శాసనసభలో ప్రస్తావించారు. గతంలో సంగీత స్వరాలలా వినిపించే మగ్గాల చప్పుళ్ళు గత ప్రభుత్వ నిర్వాకాలతో మోగబోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో నికి వచ్చాక నేతన్నలలో మళ్ళీ ఆశలు చిగురించాయని మంత్రి లోకేష్ మంగళగిరిలో చేనేతల సంక్షేమం కోసం చేపట్టిన విన్నూత్న పథకాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలోని పాటూరు పరిసర గ్రామాలలో పద్మశాలి, దేవాంగ, కైకాల, తొగట లాంటి 9 ఉప కులాల వారు 40 వేల వరకు ఉన్నారని చేనేత వృత్తిపై ఆధారపడి జీవ నం సాగించే నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 76 లక్షలతో మంజూరైన మిని క్లస్టర్‌లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్స రానికి గాను రూ.20 లక్షలు విడుదల అయ్యాయన్నారు. అందుకు సహాయ సహకారాలు అందిం చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నేతన్నలను ఆర్థికంగా ఆదుకునే చేనేత సహకార సొసైటీలు రాష్ట్ర వ్యాప్తంగా 45 ఏర్పాటు

-మిగతా 2లో

---




### నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల

## విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు

- అదనపు కమిషనర్ వైఓ నందన్

*నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :*

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 120 మైక్రోన్ల కన్నా తక్కువ స్థాయి గల సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, విక్రయం తదితరాలను నిషేధిస్తున్నట్లు అదనపు కమిషనర్ వైఓ నందన్ స్పష్టం చేశారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీదారులు, రిటైలర్లు, ఇతర విక్రయదారులతో ప్రత్యేక సమావేశాన్ని కార్పొరేషన్

-మిగతా 2లో

---

## వీడిన మర్డర్ మిస్టరీ..

- నిందితుడిని అదుపులో తీసుకున్న పొదలకూరు పోలీసులు..
- నిందితుడుని పట్టించిన సీసీ టీవీ ఫుటేజ్
- వివరాలను వెల్లడించిన నెల్లూరు రూరల్ డీఎస్పీ




*పొదలకూరు, మేజర్‌న్యూస్ :*

పట్టణంలోని స్మశాన వాటికలో గత నెల 28న దారుణ హత్యకు గురైన మతి స్థిమితం లేని యాచకుడు కేసుకు సంబంధించిన నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు పొదలకూరు సర్కిల్ ఆఫీస్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. కేసుకు సంబంధించి ఆయన మాట్లాడుతూ.. హత్యకు గురైన వ్యక్తి గత రెండేళ్లుగా పొదలకూరు పట్టణంలో యాచకుడిగా జీవిస్తున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ఆధారంగా నిందితున్ని పట్టుకున్నారు. హత్య కేసులో నిందితుడు కొడవలూరు మండలానికి చెందిన రమేష్‌గా గుర్తించారు. పట్టణంలోని సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడుని గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు గతంలో కూడా నేర చరిత్ర కలిగి ఉందని తెలిపారు. నిందితుడు యాచకుడిని

-మిగతా 2లో

# డ్రైను కాలువల్లో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టండి

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైను కాలువల పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని, పూడికతీత అనంతరం రోడ్లపై సిల్ట్ వ్యర్థాలు లేకుండా వెంటనే తొలగించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ 13వ డివిజన్ గౌడ హాస్టల్ సెంటర్, బాలాజీ నగర్, దర్గా వీధి, బ్యాంకు కాలనీ, రెయిన్‌బో నగర్, గ్యాస్ గోడౌన్ సెంటర్ ప్రాంతాలలో పర్యటించారు. పర్యవేక్షణలో భాగంగా విధులలో నిర్లక్ష్యం వహించిన 13వ వార్డు సచివాలయానికి సంబంధించిన శానిటేషన్ కార్యదర్శి వెంకటరత్నం, ప్లానింగ్ సెక్రటరీలు మనోజ్, రఘు, ఎమినిటీస్ సెక్రటరీ పవన్ నలుగురికి మెమోలు ఇవ్వవలసినదిగా అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణలో మేజర్ కాలువల పూడికతీత సిల్ట్ తొలగింపు చర్యలను చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే మెయిన్ రోడ్లలో భవన నిర్మాణాల వ్యర్థాలు, రోడ్డుమీద ఉపయోగంలో లేని కరెంటు స్తంభాలు, రోడ్డు మధ్యలో వేలాడుతున్న వైర్లను గుర్తించి సంబంధిత కార్యదర్శులపై కమిషనరు ఆగ్రహం వ్యక్తం చేశారు. నివాసం లేని ప్రైవేట్ బిల్డింగ్ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరిగి, విషపు కీటకాలు చేరుటకు అవకాశం ఉన్నందున సంబంధిత భవన యజమానికి వెంటనే ప్రాంగణం శుభ్రపరచుకొనవల్సిందిగా నోటీసు జారీ చేయవలసిందిగా పబ్లిక్ హెల్త్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఇటీవల కాలంలో నిర్మించిన రోడ్లు కృంగిపోయినట్లు గమనించిన కమిషనర్ సంబంధిత కాంట్రాక్టరుకు నోటీసులు జారీ చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా గ్యాస్ గోడౌన్ వద్ద అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనానికి సంబంధించిన నివేదికలు ఇవ్వాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం రామలింగాపురం వద్దనున్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్‌లో టోకెన్ విధానం, పారిశుద్ధ్య నిర్వహణపై నిర్వాహకులకు వివిధ సూచనలు జారీ చేశారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, హార్టికల్చర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రకాష్, సర్వేయర్ కామేశ్వరరావు, రెవెన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

### భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్‌ల

# నూతన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోండి

## టౌన్ ప్లానింగ్ ఆర్‌డీడీ మధు కుమార్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్లపై నూతనంగా నిర్దేశించిన మార్గదర్శకాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు అవగాహన పెంచుకోవాలని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ మధు కుమార్ సూచించారు. రాష్ట్ర మున్సిపల్, పట్టణా భివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు భవన నిర్మాణ అనుమతులు, లేఔట్స్‌పై నూతనంగా జారీ చేయబడిన ప్రభుత్వ ఉత్తర్వులు జీవోఎం ఎస్‌నెం.3,4,5, 20లపై శిక్షణ, అవగాహన కార్యక్ర మాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన పట్టణ ప్రణాళిక విభాగంలో నూతన జీఓఎం.నెం3 లేఅవుట్, జీఓ ఎంనెం.4లో బిల్డింగ్ రూల్స్ మార్పులు, జీఓఎం.నెం.5 డెలిగేషన్ పవర్స్, జీఓఎం.నెం.20లో ఏపీడీపీఎంఎస్ ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో సెల్ఫ్ సర్టిఫికెట్ స్కీంపై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పైతెలిపిన వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీలు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చూడాలని, నూతన ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ పనిచేయాలని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణం జరిగేటప్పుడు ఎటువంటి అతిక్రమములు, అనుమతికి మించి అంతస్తులు నిర్మాణం చేసిన, సెట్ బ్యాగ్స్ లేకుండా నిర్మాణాలు చేసిన, రోడ్లపై ర్యాంపులు కట్టడంపై ప్రజలకు టౌన్ ప్లానింగ్ రూల్స్ పట్ల అవగాహన కల్పించే విధంగా సిబ్బంది, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ నందన్, సీపీ పద్మజ, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్లానింగ్ ఆఫీసర్ హిమబిందు, అసిస్టెంట్ సిటీ ప్లానర్స్ వేణు, ప్రకాష్ బాబు, జిల్లాలోని లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్, బిల్డర్లు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గాన్ని టిడ్కో పరిధిలో చేర్చండి

## పేదలకు పక్కా గృహాలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సెమి అర్బన్ ప్రాంతమైన కోవూరు నియోజకవర్గాన్ని టిడ్కో పరిధిలో చేర్చాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె శాసనసభలో ప్రభుత్వ పక్కా గృహాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గ పరిధిలో 8,660 మంది పక్కా గృహాల కోసం దరఖాస్తు చేశారని, కోవూరు మండలం పడుగుపాడు, విడవలూరు మండలం చౌకిచర్ల, కొడవలూరు మండలం చంద్రశేఖరపురంతో పాటు బుచ్చి పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములలో పేదలకు పక్కా గృహాలు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతుండగా.. జోక్యం చేసుకున్న ఉప సభాపతి రఘురామరాజు ఈ ప్రశ్న మున్సిపల్ శాఖ పరిధిలో రాదన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుడా పరిధిలో ఉన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని టిడ్కో పరిధిలో చేర్చాలని ఉప సభాపతి ద్వారా ఆమె మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు.

### నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలపై

# కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం నాడు 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణ చర్యలలో భాగంగా సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీదారులు, రిటైలర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని నిషేధించిన ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీని ఇకనుంచి కచ్చితంగా ఆపివేయాలని అదనపు కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా క్రమం తప్పకుండా ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై దాడులు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలకు భారీ స్థాయిలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా వైఎస్ఆర్ జెండా..

(మొదటి పేజీ తరువాయి)

అబద్ధాలు చెప్పే అధికారంలోకి వచ్చిన చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. కోవూరు నియోజకవర్గం పూర్తిగా మాఫియా చేతుల్లో చిక్కుకుందని, నియోజకవర్గంలో మద్యం, గంజాయి మాఫియా అడ్డగా మారిందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిమట శేషగిరి, కొండ శీనయ్య, మాణిక్యరావు, సర్పంచ్ బొచ్చు సుప్రజ, ఎంపీపీ గాలి జ్యోతి, అన్ని మండలాల వైసీపీ కన్వీనర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీడిన మర్డర్ మిస్టరీ..

(మొదటి పేజీ తరువాయి)

శివాలయం వీధిలోని స్మశాన వాటికలోకి తీసుకెళ్లి స్వలింగ సంపర్కానికి ప్రేరేపించడం, అక్కడ ప్రతిఘటించడంతో కర్రతో తలపై మోది హత్య చేయడం, చనిపోయిన తర్వాత కూడా అతనిపై అత్యాచారానికి పాల్పడ్డాడని, తదనంతరం అక్కడ నుంచి పరారయ్యాడని తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అతని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కేసును త్వరగతిన ఛేదించిన పొదలకూరు సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ హనీఫ్, సిబ్బందిని అభినందించారు. జిల్లా ఎస్పీ చేతుల మీదగా పొదలకూరు సీఐ, ఎస్ఐలకు రివార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# నేతన్నల కోసం టెక్స్‌టైల్ పార్క్ నిర్మించండి



(మొదటి పేజీ తరువాయి)

కాగా.. కోవూరు నియోజకవర్గంలో 3 ఉన్నాయని, వారికి ముడిసరకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. చేనేత రంగంలో అత్యాధునిక డిజైన్లకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి కోవూరు ప్రాంతంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల ప్రయోజనార్ధం నిర్మించ తలపెట్టిన చేనేత భవనానికి సంబంధించిన స్థలం ఆక్రమణకు గురై ఉందని, దాన్ని అక్రమార్కుల చెర నుంచి విడిపించి కోవూరు నియోజకవర్గంలో చేనేత భవనం నిర్మించాలని ఆమె అభ్యర్ధించారు. ఆరోగ్య బీమాతో పాటు చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో అడిగిన ప్రశ్నకు రాష్ట్ర చేనేత శాఖ మంత్రి సవిత సమాధానమిస్తూ.. హామీలకు సంబంధించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. చేనేత కార్మికులకు ఎన్‌హెచ్‌డీసీ ద్వారా సబ్సిడీ రుణాలతో పాటు 50 సంవత్సరాలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సదుపాయం కలిపించినట్టు వివరించారు.

# రూరల్ మండలంలో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలో 10 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనివాసులు నెల్లూరు రూరల్ మండలం ఎంపీడీవో వి.సైలేంద్ర కుమార్, నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ లాజరస్, నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి నాగమోహన్, గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ తుళ్లూరు మల్లికార్జున అన్ని కొనుగోలు కేంద్రాలకు అవగాహన నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ములుముడి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించి, తరువాత నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ సౌత్ మోపూరు, ఆమంచర్ల, దొంతాలి గ్రామాలను సందర్శించారు. ఎంపీడీవో, సహాయ వ్యవసాయ సంచాలకులు, నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి, గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ టి.మల్లికార్జున్ కందమూరు, గొల్ల కందుకూరు గ్రామాలలో, వెల్లంటి గ్రామాలను సందర్శించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు అవగాహన కల్పించారు. తర్వాత మధ్యాహ్నం సహాయ వ్యవసాయ సంచాలకులు, నెల్లూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి కలివెలపాలెం, మాదరాజు గూడూరు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ప్రతి రైతు స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వ్యవసాయ సహాయకుల ద్వారా టోకెన్లు పొందవలెనని తెలియజేసినారు గ్రేడ్ ఏ ధాన్యం మద్దతు ధర కింటాకు 2320 రూపాయలు ఉంటుందని రవాణా ఖర్చులో హమాలీ ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తమ ధాన్యాన్ని మద్దతు ధర కంటే తక్కువ ధరకు దళారులకు. ఇచ్చి మోసపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు విశిష్టమైనవి : అనిల్



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల అనిల్ విచ్చేసి విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ ఎన్నో మహోత్తర కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. చిన్న వయసులో మల్లికార్జున్ ఎన్నో మంచి పనులు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రవీణ్, సంఘం నరేష్, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దాన్యం కొనుగోలు కేంద్రాల మీద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి తహశీల్దార్ మాట్లాడుతూ.. రైతులకు కనీస మద్దతు ధర గురించి తెలియజేశారు. సాధారణ రకాలకు క్వింటాల్ (100) కేజీలకు 2300 రూ, గ్రేడ్ ఏ రకాలకు క్వింటాల్ (100) కేజీలకు రూ.2320 ధర ఉందని వివరించారు. తేమ శాతం 17 కన్నా ఎక్కువ ఉన్నచో 1శాతానికి, 100 కేజీలకు ఒక కేజీ చొప్పున ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఎం.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యాన్ని అమ్మదలచిన రైతులు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, కోపరేటివ్ బ్యాంక్ వాళ్ళు ఏర్పాటు చేసిన పీపీసీ టెక్నికల్ అసిస్టెంట్ సంప్రదించి ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని తెలియజేశారు. రైతుకు సంబంధిత రవాణా జరుపు వాహనాలకు జిపిఎస్ లేని యెడల ప్రభుత్వం ద్వారా ఉచితంగా అమర్చబడునని ప్రతి రైతుకి తెలియజేశారు. అంతేకాకుండా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల క్లుప్తంగా రైతులందరికీ అవగాహన కల్పిస్తూ, వారికి కొనుగోలు కేంద్రంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నచోవారిని సంప్రదించమని చేశారు. ఈయొక్క కొనుగోలు కేంద్రాల్లో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారి పాత్ర ఎంతవరకు అనేది రైతులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు, రైతులు పాల్గొన్నారు.

## బీజేపి నూతన కమిటీ ఎన్నిక



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి బీజేపీ మండల నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాల యంలో జరిగింది. ఈసందర్భంగా జిల్లా జనరల్ సెక్రెటరీ గడ్డం విజయకుమార్, జిల్లా సంస్థాగత ఎన్నికల అధికారి వెంపులూరి. భాస్కర్ గౌడ్‌లు తదితరులు నూతన కమిటీ మండల బీజేపీ అధ్యక్షురాలిగా పాలుగుళ్ల విజయలక్ష్మిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను అధక్షురాలిగా ఎంపికచేసిన ప్రతి ఒక్కరికి ధన్యావా దాలన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు. నాపై ప్రజలు, నాయకులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయనన్నారు. అనంతరం ఆమెను పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రాజేష్, స్థానిక నాయకులు మన్నేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మహిళా విభాగం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రధాన అతిథిగా డాక్టర్ వి.సుజాత (డిఎంహెచ్ఓ, నెల్లూరు), ప్రత్యేక అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, గౌరవ అతిథిగా సిహెచ్.వి. చాముండేశ్వరి (వీఎస్‌యూ ఆర్థిక అధికారి) హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. సుజాత మాట్లాడుతూ.. మహిళా సాధికారత, ఆరోగ్యంపై అవగాహన, వృత్తి అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే ఆత్మవిశ్వాసం, నిరంతర విద్య, ఆర్థిక స్వావలంబన అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పాత్రను మరింతగా పెంపొందించడానికి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం, సహాయం కోరడానికి వెనుకాడకుండా ముందుకు రావడం ఎంతో అవసరమని తెలిపారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. విద్యార్థినులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కృషితో విజయం సాధించాలన్నారు. నేటి సమాజంలో మహిళలు నాయకత్వ పాత్ర పోషించేలా తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. వీఎస్‌యూ ఆర్థిక అధికారి సిహెచ్‌వి చాముండేశ్వరి మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబన ఎంతో అవసరమని, ఆర్థిక స్వాతంత్ర్యం నిజమైన స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించినప్పటికీ, కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయని, వాటిని అధిగమించేందుకు విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆత్మబలం ముఖ్యమైన ఆయుధాలని వివరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా డాక్టర్ కె.సునీత, ఆచార్య సిహెచ్. విజయ, ఆచార్య సుజా ఎస్.నాయర్, డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ జి.విజయలక్ష్మి, డాక్టర్ సాయి శ్రవంతి తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ వి.సుజాత, సిహెచ్ వి.చాముండేశ్వరిలను సత్కరించారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## కార్మికుడుకి సీపీఎం ఆధ్వర్యంలో సంతాపం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామంలోని ఐఎంఎల్ డిపోలో పనిచేసే కార్మికుడు నల్లమేకల మస్తాన్ (35) ఆత్మకూరు. ఇసనాకవారి పాలెం వద్ద జరిగిన స్కూటర్ యాక్సిడెంట్‌లో మరణించారు. సీపీఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ మాదాల వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, అల్లాడి గోపాల్, సీపీఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్దన్లు మస్తాన్ మృతికి సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.

## కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన అమరా



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ ఆర్యవైశ్యులు బీజేపీ నాయకులు అమరా సుబ్బారావు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను గురువారం వైజాగ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వస్త్ర వ్యాపార సమస్యలపై వెనుక పత్రాన్ని అందించారు. అనంతరం అమర మాట్లాడుతూ.. వస్త్ర వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక వినతి పత్రాన్ని అందించామని సమస్యలు పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వారితోపాటు వస్త్ర వ్యాపారులు కూడా ఉన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులు దాఖలు చేసుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బీసీ కార్పొరేషన్ ద్వారా టైలరింగ్లో మహిళలకు ఉచితశిక్షణ 74మందికి ఇచ్చేందుకు ఉత్తర్వులు అందాయని మహిళలు ఓబిఎంస్‌లో దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని ఎంపీడీఓ అప్పాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలాలలో బిసీలు-22, కమ్మ-12, రెడ్డి 16, ఈబిసీ-10, ఆర్యవైశ్య4, బ్రాహ్మణ 4, ఇవ్వనున్నట్లు తెలిపారు.

# గుంపర్లపాడు హైస్కూల్లో ఘనంగా సరస్వతీ పూజ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని గుంపర్లపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలో పదవ తరగతి విద్యార్థులు ఘనంగా సరస్వతి దేవి పూజను నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.పోతులూరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి నాగరాజు సరస్వతీ దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులను హెచ్‌ఎం ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. అదేవిధంగా మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల సంబంధించిన ఆఫీస్ సబ్ ఆర్డినేట్ నారాయణమ్మ, ఆయా చిన్నమ్మ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు కృష్ణవేణి, పద్మమ్మలను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టమూరు మోహన్‌రెడ్డి, భాస్కరరావు, రమణయ్య, మురళి కృష్ణ, విజయ్ కుమార్, శివకుమార్, మోసెస్, వాసు, శశివర్ధన్ బాబు ఆఫీస్ సిబ్బంది కాన్సిరాం, వెంకట శ్రీనాథ్ బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో 9 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని శ్రీకొలను, గుంపర్లపాడు, అనుమసముద్రం, గ్రామ రైతు సేవా కేంద్రాల్లో శుక్రవారం గ్రామ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పెద్దబ్బీపురం, గుడిపాడు, రాజవోలు, రైతు సేవా కేంద్రంలో తహసిల్దార్ శ్రీ రామకృష్ణ, కొండమీద కొందూరు, చిరమణ, జమ్మవరం, రైతు సేవా కేంద్రాల్లో ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఆధ్వర్యంలో గ్రామ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ.. మండలంలోని కొండమీద కొందూరు, పెద్దబిపురం, గుడిపాడు, చిరమన, రాజవోలు, అనుమసముద్రం, గుంపర్లపాడు,శ్రీకొలను, జమ్మవరం, గ్రామాల్లో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రాలన్నీ కూడా రాజవోలు సొసైటీ ఆధ్వర్యంలో పనిచేస్తాయని తెలిపారు. మండలంలోని రైతులు వారు సాగుచేసి పండించిన ఆర్ఎన్ఆర్ 15048 లు, నెల్లూరు 34449లు, కేఎన్ఎం 1638లు, వీటితోపాటు ఇతర ఏ గ్రేడ్లు,కు పుట్టుకు, రూ.19720 రూపాయల లెక్కన ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ధాన్యంకు 17 శాతం లోపు లేనియెడల ఒక శాతం తేమను కింటాకు, ఒక కిలో తరుగు లెక్కన ఇచ్చి అమ్ముకునే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్ముకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు కే.తులసి, ఎం.శ్రీనాథ్, కే.శ్రీహరి, ఏ.సాయినాథ్, ప్రసాద్, ఎస్.మంజుల, టి.మాధవి, విజయమ్మ, సంధ్యారాణి, ఆయా గ్రామ రైతులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## రైతులకు అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి సూచన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని అక్కడే ధాన్యం అమ్మకాలు చేసుకోవాలని బ్రహ్మ దేవి అధికార పార్టీ నాయకులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మదేవి గ్రామ సచివాలయం నందు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా దాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులు అందిస్తున్న ప్రయోజనాలను ఆయన వివరించారు. మంత్రం మండల వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని వివరించారు. ప్రైవేట్ మార్కెట్లో ధాన్యం అమ్మితే మోసపోతారని దళాలు బారిన పడవద్దని వ్యవసాయ శాఖ అధికారి సూచించారు. ఈ గ్రామంతోపాటు మరో ఎనిమిది గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రగతి పరిశీలించిన ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శకునాలపల్లి పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రగతిని శుక్రవారంవిద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి పరిశీలించారు. 1, 2, 6 తరగతుల విద్యార్థులను ఆంగ్లము, గణిత విషయాలలో వారి ప్రగతిని పరిశీలించి 1.2 తరగతుల విద్యార్థులకు ఆటపాటల ద్వారా స్వయంగా ఆయన ఆంగ్ల అంకెలను నేర్పించారు. ఆనందంగా ఆహ్లాదంగా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నారని విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలు బాగున్నవని డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనంను పరిశీలిస్తూ ప్రతిరోజు నూతన మెనూ ప్రకారం రుచి శుచికరంగా భోజనం చేయవలెనని వంట నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జి.సుబ్బారెడ్డి, పీవీ రత్నం, ఎస్కే ఖాదర్ బాషా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పది పరీక్షా కేంద్రాల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఈనెల 17వ తేది నుంచి జరిగే పదోతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వాహణకోసం ఏర్పాటుచేసిన పది పరిక్షా కేంద్రాలను శుక్రవారం ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, సెయింట్ మేరీస్, హెూలీ ఎంజెల్స్, మండలంలోని గండిపాళెం గురుకుల పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలల కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పరీక్షా కేంద్ర అధికారులు విద్యార్థులకు సరిపడా వెలుతురు, గాలి, వచే లాచూడడంతోపాటు మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యార్థులు భయపడకుండా పరీక్షలకు హాజరై బాగా వ్రాసి మంచి మార్కులు పొందాలన్నారు. అనంతరం జడ్పీ పాఠశాల్లో రికార్డులు పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

● సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి అంకయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈనెల 17వ తేదీ వరకు గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలు జరుగుతాయి అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడం పట్ల ప్రజలను కలిసి చైతన్య పరచడం, అసంపూర్తిగా మిగిలి ఉన్న విషయాన్ని నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీ, అదేవిధంగా పొల్యూటర్ పే ప్యాకేజీ అంశం, మత్స్యకారుల సమస్యలు తదితర విషయాల గురించి పోరాటం చేస్తామని మండల కార్యదర్శి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తూ ప్రజా పోరాటాలు సాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నక్క రాధయ్య, మల్లికార్జున్, మస్తాన్ షా తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ ఆడిట్‌కు సిబ్బంది సమాయత్తం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో త్వరలో జరిగే ఉపాధిహామీ సామాజిక తనిఖీకి జరగనుండడంతో క్షేత్రసహాయకులు రికార్డులు సరిచేసుకోవడంలో శుక్రవారం ఉపాధి కార్యాలయంలో సమాయత్తమయ్యారు. ఈ సందర్భంగా ఏపీఓ శ్రీనివాసులు, ఎస్ఆర్పీ బుజ్జి మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సబంధించి ఉదయగిరి మండలంలో ఉపాధిహామీ పథకంకింద రూ.11కోట్లు, పీఆర్ శాఖకు సంబంధించి రూ.96లక్షలు, ఇరిగేషన్ రూ.1.94కోట్లు, పనులు జరిగాయన్నారు. వీటికి సంబంధించి జరిగిన పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీ బృందం తనిఖీ చేస్తుందన్నారు. తనిఖీకి సంబందించి ఒక ఎస్ఆర్పీ, ఏడు మంది డీఆర్పీలు, మరోఏడుమంది విఎస్‌లు తనిఖీలు చేస్తానన్నారు. తనిఖీ బృందానికి సిబ్బంది సహకరించాలన్నారు.

# జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమెన్స్ ఎంపవర్మెంట్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్, ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగ కోఆర్డినేటర్ వి.వసుంధర దేవి మాట్లాడుతూ.. 2025వ సంవత్సరం యొక్క ఉమెన్స్ డే థీమ్, ఆక్సిలరేట్ యాక్షన్ ప్రకారం మహిళలందరూ ఉన్నత విద్యను అభ్యసించి విద్యారంగంలో వైద్య రంగంలో పారిశ్రామిక రంగంలో అత్యున్నత స్థాయిలో నిలవాలని, ఉమెన్స్ ఇన్, టెక్నాలజీ ఉమెన్, ఇన్ ఆస్ట్ర నాట్ విభాగంలో కూడా ఉత్తమ ప్రతిభను నైపుణ్యతను చూపాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు అధిరోహించి మహిళలను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని తమ గమ్యా స్థానాన్ని చేరుకోవాలని తెలిపారు. అంతేకాకుండా స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి మాట్లాడుతూ.. విద్యార్థినులు క్రమశిక్షణతో కష్టపడి ఇష్టంగా చదివి తమ జీవితాలను ఉన్నతంగా ఆర్థికంగా ఉన్నతిని సాధించాలని కోరారు. నేటి విద్యార్థులే రేట్ పట్టి భావి భారతం మహిళల అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు, కళాశాల మహిళా అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థులు అందరూ పాల్గొని స్ట్రాంగ్ ఉమెన్, స్ట్రాంగ్ వరల్డ్, ఎంపవర్డ్ ఉమెన్ అంటూ నినాదాలు చేశారు. కళాశాల యాజమాన్యం దొడ్ల కుమార్ రెడ్డి, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి మహిళా అధ్యాపకులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించండి

● విద్యుత్ శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాసులు రెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యుత్ వినియోదారులకు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ వారు విద్యుత్ బిల్లు ఇచ్చిన 15 రోజులు లోపల బిల్లులు చెల్లించిన ఎడల ఎటువంటి అదనపు చార్జీలు ఉండవని బిల్లు ఇచ్చిన 15 రోజుల తరువాత బిల్లు చెల్లించిన ఇప్పుడు అదనపు చార్జీలు ఉంటాయని, అలాగే 30 రోజుల లోపల అనగా నెలాఖరు లోపల బిల్లింగ్ చెల్లించిన ఆ తరువాత నెల ఒకటో తారీకు నుండి ఎప్పుడైనా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ సర్వీసును తొలగించడం జరుగుతుందని తెలిపారు. మరల తొలగించిన విద్యుత్ సర్వీసును సాయంత్రం ఐదు గంటల లోపల పునర్జించబడుతుందని సాయంత్రం ఐదు గంటల తర్వాత వచ్చిన వారికి మరుసటి రోజున వరుస క్రమంలో సర్వీసును పునర్ధించబడతాయన్నారు. కాబట్టి విద్యుత్ వినియోగదారులు అందరూ నెల ఆఖరు తేదీ లోపల విద్యుత్ బిల్లులు చెల్లించి మా సమస్తకు సహకరించాలని మండల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు ప్రముఖ హాస్పిటల్ అపోలో సీనియర్ పలమనాలజిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రావణి రెడ్డి, కొవ్వూరు ఏపీ ఎస్పీడీసీఎల్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.తేజ శృతి, ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ వి.చంద్రజ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.. మహిళల ప్రాధాన్యత, వారి ఆవశ్యకత, వారి ఎంపవర్మెంట్ వంటి వాటి గురించి ఇంజనీరింగ్ విద్యార్థులకు తెలియజేశారు. ఇంకా వారు మాట్లాడుతూ.. నాటి నుంచి నేటి వరకు సొసైటీలో స్త్రీ పాత్ర ఎంత విలువైనదో, ఎంతో ఓపికతో అన్ని యాజమాన్యాలను ముందుకు నడుపుకుంటూ పోతూ ఒక చక్కని మెరాకల్స్‌ని అందిస్తున్నారని మీరు కూడా అలాగే సమాజ స్థాపన కోసం తోడ్పడాలని వారు ఇంజనీరింగ్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓఆర్వి రమణారెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ అన్ని డిపార్ట్మెంట్ల కోఆర్డినేటర్స్, మహిళా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఇంజనీరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి పుట్టినరోజు వేడుక




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామ సచివాలయం నందు డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి మర్రి శ్యామ్ సుధాకర్ కుమార్తె లెన్సి శ్రేష్ఠ జన్మదిన వేడుక సందర్భంగా బోగోలు కుమ్మరి వీధి అంగనాండి కేంద్రంలో తోటి విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లెన్సీ శ్రేష్ట కుటుంబ సభ్యులు, మేనమామ కళ్యాణ్, అంగన్వాడి టీచర్ మనోజ, అంగన్వాడి హెల్పర్ శేషమ్మ, ఆశ వర్కర్ బోగిరి అరుణ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవం మీద

# ముస్లింలు దాడి చేయడం హేయమైన చర్య

### విశ్వహిందూ పరిషత్ ఖండన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఈనెల 4వ తేదీన రాయచోటిలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా భక్తి శ్రద్ధలతో జరిగే వీరభద్రం స్వామి వారి పార్వేటి ఉత్సవం నిర్ణయించిన రహదారి మీదుగా జరుగుతున్న సందర్భంలో అన్యమతస్తులు పథకం ప్రకారం ఏకపక్షంగా ఉత్సవంపై దాడికి తెగబడటం వల్ల ప్రశాంతంగా, భక్తి ప్రపత్తులతో జరిగే ఉత్సవం తీవ్రమైన గందరగోళానికి దారితీసిందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు అప్పల శ్రీధర్ తెలిపారు. శుక్రవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10వ తేదీన విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్‌కు వినతపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ దాడిని హిందువులకు అవమానంగాను మనోభావాలపై దాడిగా భావిస్తున్నామన్నారు. హిందువుల మీద జరుగుతున్న ఏకపక్ష దాడులను, అణచివేతను ఖండిస్తున్నామన్నారు. అంతేకాక దేవుని ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, చిన్నపిల్లలపై కూడా దాడి జరగడం హేయమైన చర్య అన్నారు. హిందూ బంధువులు మాత్రమే పాల్గొన్న ఈ ఉత్సవంపై అన్యమతస్తులు వల్ల జరిగిన దాడిని హిందూ సంస్థల కార్యకర్తలను బాధ్యులని చేస్తూ బురద జల్లి హిందూసమాజంపై జరిగిన దాడిని తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులు కూడా కేసులు కట్టే విషయంలో ముస్లింలు ఎక్కడ బాధపడతారో అని బాధితులైన హిందువుల మీద తీవ్రమైన సెక్షన్లు పెట్టి ముస్లింలను వాళ్ళ మనోభావాలు ఎక్కడ దెబ్బ తింటాయో అని వారిపట్ల సున్నితంగా వ్యవహరించడం హిందువులకు పుండు మీద కారం చల్లినట్టుగా ఉన్నది. గత కొద్దిరోజుల క్రితమే రాయచోటిలో అయ్యప్ప స్వామి యాత్రపై కూడా అన్యమతస్తులు దాడిచేసి ఇబ్బందులు సృష్టించారు. ఇదంతా అన్యమతస్తులు ప్రణాళికబద్ధంగా హిందూ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసి తమ ఆధిపత్యాన్ని చెలాయించడం కోసం ఇలా పదే పదే హిందూ సమాజంపై దాడులు చేస్తుంటే పోలీసు శాఖ వారికే కొమ్ముకాస్తున్నది. దాడులుచేసిన అన్యమతస్తులను కాక ఉత్సవం జరుపుకుంటున్న హిందూ భక్తులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో హిందూ పరిషత్ నాయకులు శశి కుమార్, గోపీనాథ్, ఏవి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీఓ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని రాజవోలు సొసైటీ కేంద్రంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆత్మకూరు ఆర్డీవో బి.పావని, సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న వడ్ల తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ.. పండించిన ధాన్యంను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఈ ఏడాది గ్రామీణ ప్రాంతాలలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే గిట్టుబాటు ధరతో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ధాన్యం అమ్మిన వెంటనే వారికి నగదు కూడా త్వరితిగతిన చెల్లింపులు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట తహసిల్దార్ శ్రీరామకృష్ణ, పీసీసీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల సేవలను..

# రైతులు సద్వినియోగం చేసుకోండి

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రబీ వరి సాగు చేసిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధర పొందవచ్చు అని వరికుంటపాడు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల సేవల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల తహసిల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్, ఈఓపిఆర్‌డి నాగూర్ వలిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకున్నట్లయితే ఉచితంగా గోనె సంచులు సరఫరాతోపాటు లేబర్ చార్జీలు, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేశారు. వరి సాధారణ రకాలకు క్వింటాకు రూ.2300, గ్రేడ్ ఏ రకానికి 2,320 రూపాయలు ప్రభుత్వ కనీస మద్దతు ధర లభిస్తుంది. కాబట్టి రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోకుండా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల సేవలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. రైతు సేవ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జరుగుతున్న ఈ కొనుగోలు కేంద్రాలలో రైతులు



తమ యొక్క ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకొని విక్రయించుకోవచ్చు అని తెలిపారు. వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవటానికి ఆసక్తి ఉన్న రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించుకొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటాద్రి, సొసైటీ సిబ్బంది మాల్యాద్రి, వ్యవసాయ సహాయకులు కూండ్ల చంద్రశేఖర్ పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై రైతులకు అవగాహన



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిక్కవరపు పాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ పంటను రైతు సేవా కేంద్రాల (రైతు సేవ కేంద్రం) ద్వారా ప్రభుత్వానికి అమ్మేందుకు (కేవైసీ) నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు వరి పొలాలకు వెళ్లి, పంట కోయే సమయాన్ని నిర్ణయించి, కూపన్లు జారీ చేస్తారు.

**ధాన్యం కొనుగోలు విధానం :** గ్రేడ్-ఎ ధాన్యంకు కనీస మద్దతు ధర రూ. 19,720/- (850 కేజీలకు) ఒక్క ఎకరానికి 40 కేజీల బస్తాలను 75రూపాయల చొప్పున ప్రభుత్వం కొనుగోలు, ధాన్యం నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ, గోతాలు, ఎత్తుడు కూలీ, రవాణా ఖర్చులను ప్రభుత్వం భరించనుంది. రైస్ మిల్లుల్లో దింపుడు కూలీని మిల్లులు నిర్వాహకులు ఏర్పాటు చేసి చెల్లిస్తారు. రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారిణి కల్పన, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు రావూరి రాధా కృష్ణం నాయుడు, జనసేన పార్టీ సర్వేపల్లి ఇన్‌చార్జ్ బి.సురేష్ నాయుడు, మండల వ్యవసాయ అధికారి డి.హరి కరుణాకర్‌రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు పి.సుప్రియా, గ్రామ నాయకులు వెంకటేశ్వర్లు, మురళీ, ఇతర రైతులు పాల్గొన్నారు.

# డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం స్థానిక మద్దూరు పాడులో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.రమేష్ బాబు మహిళా ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళ రక్షణ, వక్రత పోటీలను మ్యూజికల్ చైర్స్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న ఈ కాలేజీలో దొరుకుతామని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారని వివిధ ప్రాంతాల్లో ఈ ఆచరణ మహిళల మహిళలకు గౌరవం గుర్తింపు నిస్తుందని మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక సాధన కల్పనగా ఉంటుందని వారు తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలు చాలా అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమస్యనైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని




తెలిపారు. కళాశాల మహిళ ఫ్యాకల్టీ మాట్లాడుతూ.. విద్యార్థుల్ని ఉద్దేశించి మహిళల రక్షణ గురించి ప్రస్తుతం అనేక చట్టాలు హెల్ప్ లైన్ నెంబర్స్ అందుబాటులో ఉన్నాయని వారి రక్షణ కోసం సందర్భాన్ని బట్టి వీటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి శివసాగర్ కుమార్వి, ద్యార్థిని, విద్యార్థులు అన్ని విభాగాల మహిళ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

## 22 మంది వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, ఇన్చార్జ్ అడ్మిన్‌లకు షోకాజ్ నోటీసులు : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, ఇన్‌చార్జ్ అడ్మిన్ కార్యదర్శులు 22 మందికి రెవిన్యూ వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న కారణంతో కమిషనర్ సూర్య తేజ షోకాజ్ నోటీసులను శుక్రవారం జారీ చేశారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఆదేశాల మేరకు ఈ నెల చివరి నాటికి కరెంట్ డిమాండ్ 100శాతం, అరియర్ డిమాండ్ 75శాతం పూర్తి చేయాలని నిర్దేశించారని తెలిపారు. అయితే ఈనెల 6వ తేదీన సూచించిన అడ్మిన్ కార్యదర్శులు జీరో వసూళ్లను చేయడంతో వారందరికీ షోకాజు నోటీసులు జారీ చేశామన్నారు.అలాగే నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో కొందరు అడ్మిన్ కార్యదర్శులు నిర్లక్ష్యం కనబరుస్తున్నారని, ఈనెల చివరి నాటికి 100శాతం లక్ష్యాలను పూర్తి చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. షోకాజ్ నోటీసులు అందుకున్న అడ్మిన్ కార్యదర్శులు రాతపూర్వకంగా వివరణ తెలియజేయాలని కమిషనర్ ఆదేశించారు.

## వరి కొనుగోలు కేంద్రంపై అవగాహన సదస్సు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉదయగిరి మండలం లోని 12 సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలపై గ్రామసభలు పెట్టి అవగాహన సదస్సులు నిర్వహించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని గుడి నరవ గ్రామంలో నిర్వహించినటువంటి వరి కొనుగోలు కేంద్రం అవగాహన సదస్సులో నిర్వహించారు. ఈ సదస్సులో ఏవో ఆంజనేయులు నాయక్ ఎంపీడీవో అప్పాజీలు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వరి పంట వేసిన రైతులను ఉద్దేశించి రైతు సేవ కేంద్రం నందు ఈ-పంట నమోదు చేసుకున్న రైతులు వరి పంటను గుడినరవ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి వరి కొనుగోలు కేంద్రంలో కనీసం మద్దతు ధరకి అమ్ముకోవాలని కోరారు. రైతులు ఎవరూ కూడాను బయట దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. గ్రేడ్-ఏ రకం అయితే 2320/-, కమన్ రకం అయితే 2300/- రూపాయలు ఉంది అని గుర్తుచేశారు. అదేవిధంగా గోనెసంచులు, లేబర్ ఛార్జ్, రవాణా ఖర్చులు అంతను ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ భరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, సొసైటి సీఈఓ పోలయ్య పాల్గొన్నారు.

## ఉల్లాసంగా అంగన్ వాడీ టీచర్లకు ఆటలు పోటీలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటాచలం ప్రాజెక్టు పరిధిలో గల పొదలకూరు పట్టణంలోని రమణారెడ్డి కాలనీలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎం.జ్యోతి లక్ష్మీ, పద్మజ, ఆదినారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు ఆటలు పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, స్పీడ్ వాక్, లెమన్ అండ్ స్పూన్ ఆటలు నిర్వహించి, గెలుపొందిన విజేతలను ఎంపిక చేశారు. శనివారం శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పరిష్కరించుకుని గెలుపొందన వారికి బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## 9న గ్రామీణ వైద్యుల వార్షికోత్సవ సభ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9 తేదీన ఆదివారం గ్రామీణ వైద్యుల 8వ వార్షికోత్సవ సభను నిర్వహించనున్నట్లు నెల్లూరు జిల్లా కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఖాజా మియా తెలిపారు. గ్రామీణ వైద్యుల కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలు కావచ్చు వారి యొక్క ఏటువంటి పరిష్కారానికైనా ముందుండి నడిపించినటువంటి కమ్యూనిటీ పారామెడిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అని తెలిపారు. 9వ తేదీన ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నెల్లూరులోని అభిరామ్ హోటల్ నందు గ్రామీణ వైద్యుల వార్షికోత్సవ జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలోని 200 మంది గ్రామీణ వైద్యులు కమిటీ సభ్యులు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి గ్రామీణ వైద్యుల రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నాయకులు పాల్గొంటారని తెలిపారు. తొలుత ఫెడరేషన్ ప్రాథమిక వైద్య సంఘాల సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని గ్రామీణ వైద్యులు పాల్గొనాలని డాక్టర్ షేక్ ఖాజా మియా కోరారు.

# చెత్తనుండిసంపదతయారీపై కరటంపాడులో శిక్షణాకార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలం కరటంపాడులోని ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌వద్ద శుక్రవారం చెత్తనుండి సంపద తయారీ, ఘనవ్యర్థపదార్థాల సమర్థ నిర్వహణ గురించి శుక్రవారం ఆత్మకూరు, ఏఎస్‌పేట మండలాలకు చెందిన విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్‌అంబాసిడర్లు, గ్రీన్‌గార్డులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కరటంపాడు షెడ్‌ను ఎల్‌టిని కేంద్రంగా నిర్ణయించనందున అక్కడ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు, ఏఎస్‌పేట ఎంపిడివోలు పి.ఐజాక్‌ప్రవీణ్, పి.ప్రసన్న కుమారిలు మాట్లాడుతూ.. చెత్తనుండి సంపద తయారీని గురించి అన్ని పంచాయతీల్లో నిర్వహించడానికి ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుంద న్నారు. గ్రీన్‌అంబాసిడర్ల ద్వారా ప్రతిఇంటినుండి తడిచెత్తను, పొడిచెత్తను విడివిడిగా సేకరించి ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాలకు తరలిస్తామని, అక్కడ వాన పాములు పెంచి వర్మికంపోస్టు తయారుచేయాల్సి ఉందన్నారు. తద్వారా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉంటుందని, పంచాయతీలకు ఆదాయం కూడా వస్తుందని వారు తెలిపారు. అనంతరం వారు క్షేత్రపరిశీలన గావించి చెత్తసేకరణ, వర్మికంపోస్టు తయారీ గురించి వివరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా గ్రీన్‌అంబాసిడర్లును, కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతిని సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, విస్తరణాధికారులు డేవిడ్, రమేష్, ట్రైనర్లు ఎం.కృష్ణ, షఫీ, ప్రకృతివ్యవసాయ కోఆర్డినేటర్ పుట్టుబోయిన సుబ్బ రాయుడు, పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్‌అంబాసిడర్లు పాల్గొన్నారు.

# రైతులకు ధాన్యంకొనుగోలు కేంద్రాల అవగాహన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లిలోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ సహాయసంచాలకులు వి.దేవసేనమ్మ ప్రసంగిస్తూ రైతులు పండించిన ధాన్యాన్ని తప్పకుండా ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, తద్వారా అధికప్రయోజనం పొందాలని కోరారు. ప్రభుత్వ ధాన్యంకొనుగోలు కేంద్రాల విధివిధానాలను ఆమె రైతులకు వివరించారు. దళారులకు తక్కువ ధరలకు ధాన్యం అమ్ముకొనకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఆమె సూచించారు. ధాన్యం సరఫరాకు ఉచిత గోనెసంచులు, మిల్లుల వద్దకు రవాణా ప్రభుత్వం సమకూరుస్తుందని ఆమె పేర్కొన్నారు. రైతులు కోయబోయే పంటను ముందుగా సంబంధిత ఆర్‌ఎస్‌కెసిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేయించుకోవాలని ఆమె సూచించారు. ధాన్యంలో తేమ శాతం 17కన్నా అధికంగా ఉంటే ఆరబెట్టుకున్న తరువాత అమ్ముకునే వీలుంటుందని ఆమె పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు మాట్లాడుతూ.. నాణ్యతాప్రమాణాలు, శాంపిల్‌సేకరణ, మిల్లులకు ధాన్యం సరఫరా గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విఏఏ వి.ప్రత్యూష, చెర్లోయడవల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే విక్రయిస్తే ప్రయోజనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయిస్తే ప్రయోజనకరమని, తగిన గిట్టుబాటు లభిస్తుందని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ కోరారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాళెం, బట్టేపాడుల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతుసేవాకేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు పంటనమోదు చేయించుకోవాలన్నారు. ఈకెవైసి చేయించుకున్న రైతులకు ధాన్యంకొనుగోలు కేంద్రంలో ధాన్యంను విక్రయిస్తే ఒకపుట్టి సాధారణ రకానికి 19950 రూపాయలు, గ్రేడ్ ఏ రకానికి 19720రూపాయలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. మండలంలో 11 ధాన్యంకొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైతులు దళారుల మాటలునమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోతాలను ప్రభుత్వమే ఉచితంగా సమకూరుస్తుందని, ఒకవేళ రైతులు స్వయంగా సమకూర్చుకుంటే ఆ ఖర్చులను కూడా ప్రభుత్వం చెల్లిస్తుందని ఎంపిడివో పేర్కొన్నారు. లోడింగ్ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని ఐజాక్‌ప్రవీణ్ వివరించారు. ఈకార్యక్రమంలో సొసైటి సియివో పద్మనాభరెడ్డి, పంచాయతీ కార్యదర్శి:, విఆర్వో, విఏఏ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పీజీ జనరల్‌మెడిసిన్‌లో బంగారుపతకం సాధించిన డాక్టర్ విరాజిత





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెందిన డాక్టర్ పందల విరాజిత కడప రిమ్స్‌లో జనరల్‌మెడిసిన్‌లో ఎండి కోర్సు చేస్తూ అత్యంత ప్రతిభచూపి బంగారుపతకాన్ని కైవసం చేసుకుంది. ఆమె పరిక్షల్లో 76.8శాతం మార్కులతో ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించింది. ఆత్మకూరు మండలం గొల్లపల్లి ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయుడు పి.సి.వి.రాఘవరెడ్డి, సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని వై.వి.స్వరాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె డాక్టర్ విరాజిత కడపలోని రిమ్స్‌లో జనరల్‌మెడిసిన్‌లో ఎం.డి కోర్సు చేస్తోంది. తిరుపతి శ్రీవెంకటేశ్వర యూనివర్శిటి ప్రొఫెసర్, ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై.వి. రామిరెడ్డికి స్వయానా మేనకోడలు అయిన విరాజిత ప్రాథమిక విద్యాభ్యాసం ఆత్మకూరులోని సెయింట్‌మేరీస్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో 10వతరగతివరకు కొనసాగించి విజయవాడలోని శ్రీ చైతన్యకాలేజిలో ఇంటర్మీడియట్ అభ్యసించింది. భువనేశ్వర్‌లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్‌సైన్సెస్ (ఎయిమ్స్)లో ఎంబిబిఎస్ కోర్సు అభ్యసించింది. అనంతరం కడపలోని రిమ్స్‌లో పి.జి చేస్తోంది. ఆమె బంగారుపతకం సాధించడంపట్ల కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభాస్కర్, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ యాదవేంద్రరెడ్డి, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ నేతలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడ కొండపై ఇంద్ర కీలాద్రిపై వెలసియున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆత్మకూరుకు చెందిన తెలుగు దేశం నాయకులు శుక్ర వారం సందర్శించుకొని అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గసర్వతో ముఖాభివృద్ధి జరగాలని, ఆమేరకు మంత్రికి మరింత శక్తిప్రసాదించాలని వారు అమ్మవారిని కోరుకున్నారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెత్తనుండి సంపదతయారీ శిక్షణలో సిబ్బంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులోని డంపింగ్‌యార్డు వద్ద చెత్తనుండి సంపద తయారీపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులతో కలిసి ప్రకృతి వ్యవసాయవిధానంలో సాగులో ఉన్న పైర్లను కూడా వారు క్షేత్రపరిశీలనగావించారు. ప్రకృతివ్యవసాయ విధానాల గురించి వారు రైతులకు, అధికారులకు వివరించారు. గ్రామ సర్పంచ్ పూనుగుంట రేవతి, పంచాయతీ కార్యదర్శి అంకయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డివిజనల్ పంచాయతీ అధికారి నయీమ్‌తాజ్, ఆత్మకూరు, ఏఎస్‌పేట ఎంపిడివోలు పి.ఐజాక్‌ప్రవీణ్, పి.ప్రసన్నకుమారి, మండల విస్తరణాధికారులు డేవిడ్ (ఆత్మకూరు), ప్రసాద్(సంగం), రామయ్య(చేజర్ల), రమేష్ (ఏఎస్‌పేట), తిరుపతయ్య(అనంతసాగరం), కరిముల్లా (ఉదయగిరి), రమేష్ (మర్రిపాడు), భార్గవి(సీతారామపురం), రమేష్(కలువాయి), పిఎస్‌లు షఫీ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ప్రకృతివ్యవసాయం ద్వారా 20సెంట్ల పొలంలో సాగుచేసిన ఆకుకూరలు, గడ్డజాతి, తీగజాతి కూరగాయలు, సుగంధ పంటలను వారు పరిశీలించారు. యూనిట్ ఇన్‌చార్జ్ పుట్టుబోయిన సుబ్బరాయుడు, ఎం.టి లక్ష్మి, డి.రమణమ్మ, ఎస్.విజయమ్మ, సుజాత, ఏపిసిఎన్ఎఫ్ డివిజన్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ మహిళలకు ఘన సన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో, సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బందిని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సిడిపివో పి.సునీలతను వారు శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సూపర్‌వైజర్లు ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరమ్మ, విజయలక్ష్మి, కస్తూరి, రమాదేవి, సురేఖ, పద్మావతి, కార్యాలయం సిబ్బంది మహాలక్ష్మి, కరీమాలను కూడా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధను కూడా వారు ఘనంగా సన్మానించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉత్తమ సేవలందించిన సహాయకులను సిడిపివో సునీలత ప్రోత్సాహక బహుమతులతో అభినందించారు. ఆటలపోటీల్లో విజేతలకు కూడా సునీలత బహుమతీప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన యూనియన్ ప్రాజెక్టు కమిటీ లీడర్లు, సెక్టార్ లీడర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.



# పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- కామధేను బీడింగ్ ప్రాజెక్టును వెటర్నరీ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయండి
- శ్రీ ఘటిక సిద్దేశ్వరం, శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి దేవస్థానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి
- అసెంబ్లీ సమావేశాలలో శాఖల తీరు నియోజకవర్గ అభివృద్ధిపై గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి/ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అమరావతిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శాఖల పనితీరు ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి, పై క్లుప్తంగా ప్రశ్నోత్తరాల సమయంలో సభ దృష్టికి తీసుకువెళ్లారు. సభాపతి రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమా వేశాలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో ముందుకు పోయి శాశ్వత అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సభ దృష్టికి తీసుకువెళ్లారు. వీరి సమన్వయం లోపంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని, ఆ ప్రాంతాలలో డ్రైనేజీ లేకపోవడం మురికి నీరు రోడ్డు మీద చేరడంతో రోడ్లు దెబ్బ తింటున్నాయని తెలిపారు. కనుక సీసీ రోడ్డు వేసే ప్రాంతాలలో ముందుగానే డ్రైనేజీ నిర్మాణం జరిపి తర్వాత సీసీ రోడ్లు నిర్మిస్తే రోడ్లకి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాలో వెనకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలంలోని చింతల దేవి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 2500ఎకరాల విస్తీర్ణంలో కామదేను బీడింగ్ ప్రాజెక్టును మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహకారంతో నెలకొల్పడం జరిగిందని, ఇక్కడ మేలు జాతి కలిగిన ఒంగోలు జాతి గిత్తలు, ఆవులు, గేదెలు, గొర్రెలు పెంపకాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో ఈ కామదేను ప్రాజెక్ట్ రెండవదని దీనిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఈ కామదేను బీడింగ్ ప్రాజెక్టు సెంటర్‌ను వెటర్నరీ శిక్షణా కేంద్రంగా కూడా అభివృద్ధి చేయాలని సభాపతి ద్వారా మంత్రులకు తెలియజేశారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో ఘటిక సిద్దేశ్వరం, శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి దేవాలయాలు ఉన్నాయని, ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని, వెంగమాంబ పేరంటాలను దర్శించుకుంటారని భక్తుల సౌకర్యార్థం, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సభ ద్వారా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. వెనుకబడిన మెట్ట ప్రాంతం అభివృద్ధి గురించి గతంలో ఎన్నడూ లేని విధంగా అసెంబ్లీలో గళం విప్పుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని సీనియర్ సిటిజెన్లు మెట్ట ప్రాంత వాసులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# పిచ్చి మొక్కలతో దుర్భరంగా ఉన్న నెక్లెస్ రోడ్డు



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నిత్యం జనసం చారంతో ఉండే నెక్లెస్ రోడ్డు పిచ్చి మొక్కలతో దుర్భరంగా ఉంది. పచ్చదనంతో సుందరంగా ఉండవలసిన ఈ రోడ్డు దుర్భరంగా మారింది. నుడా ఆధ్వర్యంలో ఇక్కడ చేపట్టిన పనులు నాసి రకంగా ఉండడంతో ప్రస్తుతం ఈ పరిస్థితి ఏర్ప డిందని పలువురు అంటున్నారు. నెక్లెస్ రోడ్డు అభివృద్ధి కోసం పచ్చదనం కోసం ఇక్కడ నుడా అధికారులు ఒక ప్రణాళిక లేకుండా పనులు చేయడంతో ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. రోడ్డు మధ్యలో వేసిన ప్లాంటేషన్ అధ్వానంగా మారింది. ప్రస్తుతం చూద్దామన్న పచ్చదనం లేకపోవడం విశేషం. ఉన్న కొన్ని మొక్కలను కొట్టివేయడం జరిగింది. స్వర్ణాల చెరువు చుట్టూ పిచ్చి మొక్కలు మొలిసి దుర్భరంగా ఉంది. నిత్యం ఇక్కడ మూలా పేట, నీలగిరి సంఘం, ఈ చుట్టు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఉదయం, సాయంత్రం వాకింగ్ కోసం వస్తారు. ఎంతో ప్రశాంతంగా ఉండే ఈ ప్రాంతంలో అభివృద్ధి చేయాల్సిన అధికారులు నామాత్ర పనులు చేయడంతో ఇక్కడ దుర్భరంగా మారింది. ఇక్కడ ప్రముఖులు, కవులవిగ్రహాలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి చుట్టూ సరైన గ్రీనరీ లేకపోవడంతో ఇక్కడ కూడా పిచ్చి మొక్కలు పెరిగిపోయి.. ఈ ప్రాంతం ఆహ్లాదకరంగా ఉండ వలసి ఉండగా అధికారులు నిర్లక్ష్యం వల్ల అధ్వా నంగా మారింది. అదేవిధంగా రోడ్డు అక్కడక్కడ పగుళ్లు ఇచ్చి దుర్భరంగా మారింది. ఈ మార్గం గుండా అనేక వాహనాలు జొన్నవాడ, నరసింహ కొండ ప్రాంతాలకు వెళుతుంటారు. ఇక్కడ సరైన వసతులు లేకపోవడం విశేషం. ఏదైనా కార్య క్రమం జరిగితే తప్ప మిగతా సమయంలో అధి కారులు కనిపించకపోవడం విశేషం. నగరపాల క సంస్థ పరిధిలోని 41వ డివిజన్‌లో ఉన్న నెక్లెస్ రోడ్డును నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, నగర పాలక సంస్థ అధికారులు పర్యటించి ఇక్క డ పరి స్థితి తెలుసుకోవడం విశేషం. ఇకనైనా అధికారులు ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎంఐజీ లేఔట్‌ను అందమైన లేఔట్‌గా తీర్చిదిద్దుతాం

**నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :** జమ్మలపాలెంలోని ఎన్టీఆర్ టౌన్ షిప్ లేఔట్‌ను కావలి పట్టణానికి అందం తెచ్చే జిల్లాల్లోకి తల మాణిక్యంగా ఉండేలా తీర్చి దిద్దుతామని నుడా చైర్మన్ కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అధికారులతో కలసి లే అవుట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నుడా తరుపున ఎక్కువ లేఔట్లను వేస్తామని తెలిపారు. ఉద్యోగస్తులకు, ఎస్సీలకు నుడా లేఔట్‌లో తక్కువ ధరకే ప్లాట్లు అందేలా చూస్తామన్నారు. జమ్మలపాలెం ఎన్టీఆర్ టౌన్ షిప్ లేఔట్ మ్యాపును చూసి తన కడుపు మండిపోయిందన్నారు. ఇక్కడ ప్లాట్లు తీసుకున్న వారు కూడా వసతులు సక్రమంగా లేవని తమకు ఫిర్యాదు చేయడంతో లేఅవుట్ పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. లేఔట్‌లో ఒక్క నెలలోనే కరెంటు సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే రోడ్లు ఎక్కడ బాగా లేకపోతే అక్కడ తిరిగి రోడ్లు వేస్తామన్నారు. ఇందులో ఎలాంటి మొలాజు లేదని చెప్పారు. లేఔట్ లో మిగిలిన భూములు కూడా అధికారులతో చర్చించి ఎలా చేయాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. లేఅవుట్లు కల్వర్టులు, రోడ్డు వసతిని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. లేఔట్‌లో ప్లాటు కొన్నవారు ఆశయాలు వమ్ము చేయకుండా డెవలప్మెంట్ చేస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు ఒకసారి తానే స్వయంగా వచ్చి పరిశీలించి ఏ లోపాల్లో ఉన్న వాటిని సక్రమంగా చేస్తామన్నారు. ఈ లేఔట్‌లో గ్రానైట్‌తో అందమైన ఆర్చి కట్టి అందమైన ఎన్టీఆర్ టౌన్ షిప్ లేఔట్‌గా పేరు పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూర్యతేజ, ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, తహసిల్దార్ ప్రమీల, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారికి శుక్రవారం పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విశేషంగా పాల్గొన్నారు. రాహుకాల దీపాలు వెలిగించిన 18 వారాలు తదుపరి 19వ వారం 76 మంది భక్తులు రాహుకాల ఉద్యాపన పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారికి 108 నిమ్మకాయల మాల, చీర, జాకెట్టు, పసుపు కుంకుమ సమర్పించి అమ్మవారిని దర్శించి ఉచిత ప్రసాద వినియోగ పొంగలి స్వీకరించడం జరిగింది. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు వేద పారాయణం 6.30 గంటలకు సంధ్యా మేళం 7.30 గంటలకు కుంభ హారతులు, 8.00 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విశేషముగా పాలుగొనటం జరిగిందని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి తెలిపారు.

### నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల విక్రయాలపై..

# కఠిన చర్యలు తప్పవు

**అదనపు కమిషనర్ వైఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 120 మైక్రోన్లకన్నా తక్కువ స్థాయి గల సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, విక్రయం తదితరాలను నిషేధిస్తున్నట్లు అదనపు కమిషనర్ వైఓ నందన్ స్పష్టం చేశారు. ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీదారులు, రిటైలర్లు, ఇతర విక్రయదారులతో ప్రత్యేక సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్య సాధనలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాల మేరకు కాలుష్య నియంత్రణ చర్యలలో భాగంగా సింగల్ యూజ్డ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీదారులు, రిటైలర్లు తగిన జాగ్రత్తలు తీసుకొని నిషేధించిన ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీని ఇకనుంచి కచ్చితంగా ఆపివేయాలని అదనపు కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా క్రమం తప్పకుండా ప్లాస్టిక్ ఉత్పత్తుల దుకాణాలపై దాడులు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలకు భారీ స్థాయిలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని కోళ్లవీది అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సూపర్ వైజర్ షాను ఆద్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా సాధికారిత, పౌష్టికాహారం, అన్నీ రంగాల్లో మహిళల రాణింపు, బాలికలహక్కులు, సమానత్వం, బాల్యవివాహాల నిర్మూలన, బేటి బచావో-బేటిపడావో తదిరాలపై అవగాహన కల్పించారు. సమాజంలో పురుషునితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. కార్యక్రమంలో పద్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం మద్దతు ధర కంటే తక్కువకు కొంటే మిల్లర్లపై చర్యలు

- రైతులు ఆందోళన చెందవద్దు
- ప్రభుత్వం తోడుగా ఉంటుంది
- 24 నుండి 48 గంటల లోపు చెల్లింపులు
- రైతులు ధాన్యం నిల్వ ఉంచుకునేందుకు అందుబాటులో 40 గోడౌన్లు
- జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం మద్దతు ధర కంటే తక్కువకు కొంటే మిల్లర్లపై చర్యలు తీసు కుంటామని కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు అనవసర ఆందోళనకు గురి కాకుండా రైతు సేవా కేంద్రాలను వినియోగించుకుని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర పొందవలసినదిగా జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ రైతులకు సూచించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో కలసి కలెక్టర్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, సంబంధిత రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను రైతులకు చెల్లించాల్సిందేనన్నారు. అంతకంటే తక్కువకు కొనుగోలు చేస్తే ఆయా దళారులు, వ్యాపారుల పై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. మిల్లర్లు పై కేసులు పెట్టే వరకు పరిస్థితి ని తీసుకురావద్దన్నారు. రైతులు, వ్యాపారులు, ఉభయులు నష్టపోకుండా ప్రభుత్వానికి మంచి ప్రభుత్వం సేకరించిన బియ్యాన్ని ప్రభుత్వ హాస్టళ్లకు, మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుండి 48 గంటల లోపు డబ్బు వారి అకౌంట్ల లో ఖచ్చితంగా జమ అవుతాయన్నారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యానికి సంబంధించి ఒక కోటి 76 లక్షలకు గాను, ఒక కోటి 66 లక్షలు 24 గంటల్లోనే జమ చేసామన్నారు. ఇప్పటివరకు 700 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించామని, రాబోయే కొద్ది రోజుల్లో 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో ప్రాక్యూర్మెంట్ లేదని, దాని వల్ల కొంత అవగాహన తక్కువగా ఉందన్నారు. మండల స్థాయిలో రైతులకు అవగాహన కలిగించేందుకు తహసీల్దార్, ఎంపిడిఓల సారథ్యంలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రతి సచివాలయ కేంద్రం గా 50 మంది రైతులతో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు. జిల్లాలోని 105 రైస్ మిల్లుల వద్ద రెవిన్యూ సిబ్బందిని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సచివాలయ సిబ్బందిని అందుబాటులో ఉంచా మన్నారు. అలాగే తేమ శాతం గురించి రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు జిల్లాలో 40 బహుళర్ధ సాధక గోడౌన్లను, వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లను నిల్వ ఉంచుకునేందుకు అందు బాటులో ఉన్నాయన్నారు. హమాలి, గోనె సంచులు, రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతులు సొంతంగా రవాణా చేసుకుంటే ఆయా చార్జీలను సైతం చెల్లిస్తామన్నారు. రైతులు ధాన్యం కోతల తేదీలను ముందుగా కొనుగోలు కేంద్రాల వారికి తెలియజేసి షెడ్యూల్ చేయించుకుంటే ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మకాలు సాఫీగా జరుగుతాయన్నారు. మిల్లర్లు ఇప్పటికే 20కోట్ల వరకు బ్యాంక్ గ్యారెంటీలు చూపించా రన్నారు. గోనె సంచులను అందుబాటులో ఉంచాలన్నారు. బ్యాంక్ గ్యారెంటీలు చూపి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించిన వారికి ప్రభుత్వం తరఫున సహకారం ఉంటుందన్నారు. జిల్లాలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని, 1.5 లక్షల టన్నుల స్థానికంగా వినియోగిస్తారని, మిగిలినది మార్కెట్‌కు వస్తుందన్నారు. జిల్లాలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. రైతులకు అన్ని వేళలా ప్రభుత్వం తోడుగా ఉంటుందని, ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దని కలెక్టర్ రైతులను కోరారు.

# పిఎం శ్రీ నిధులను సద్వినియోగం చేసుకోవాలి



- పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారుచేయండి
- హెచ్‌ఎంలకు జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచన

**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పిఎంశ్రీ (ప్రైమ్ మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం ద్వారా ఎంపికైన పాఠశాలలకు మంజూరైన నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ హెచ్‌ఎంలకు సూచించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో పిఎంశ్రీ నిధుల వినియోగం, పాఠశాలల్లో పెండిరగ్‌లో వున్న అభివృద్ధి పనులపై సమగ్రశిక్ష ఇంజనీర్లు, హెచ్‌ఎంలతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యానాణ్యత, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ప్రతిభాసామర్థ్యాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం పిఎంశ్రీ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. ఈ పథకంలో భాగంగా జిల్లాలో ఎంపికైన 42 పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో కెమిస్ట్రీ, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడామైదానాలు, లైబ్రరీలు, కిచెన్ షెడ్స్, మరుగుదొడ్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.5.33 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు సుమారు 3 కోట్లు నిధులు ఖర్చయ్యాయని, మిగిలిన 2 కోట్ల నిధులను ఏప్రిల్ నెలాఖరులోగా ఖర్చుచేయాలని, ఎట్టిపరిస్థితుల్లో కూడా నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఉండకూడదన్నారు. రాబోయే ఐదేళ్లను దృష్టిలో వుంచుకుని పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారుచేసి ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య సుమారు 800 వరకు ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని హెచ్‌ఎం లకు సూచించారు. ఉపాధిహామీ పథకం ద్వారా పాఠశాలల్లో ప్లాంటేషన్, సీసీ రోడ్లు మంజూరు చేస్తామని చెప్పారు. స్వచ్ఛభారత్, పిఎంశ్రీ, సమగ్రశిక్ష జనరల్ ఫండ్స్ ద్వారా మంజూరవుతున్న అన్ని నిధులను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుని పిఎం శ్రీ పాఠశాలలను ఆదర్శపాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని హెచ్‌ఎంలకు పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో సమగ్రశిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సుబ్బరాయులు, ఎఎం సుధీర్‌బాబు, పాఠశాలల హెచ్‌ఎంలు, సమగ్రశిక్ష ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానం ప్రాంగణంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ స్వామి అమ్మవార్ల దేవస్థానం ప్రాంగణంలో ప్రతిరోజుమజ్జిగ ఏర్పాటు చేయు కార్యక్రమం జరిగింది. దర్శనానికి విచ్చేయు భక్తులకు యాత్రికులకు దేవస్థాన ప్రాంగణంలో ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ చేయడం బృహత్కరమైన కార్యక్రమం. ఆ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి అర్వభూమివెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

## తాటిపర్తి చెరువులో పడి మహిళ మృతి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** బర్రెలను తొలుకొని చెరువులోకి వెళ్ళిన ఓ మహిళా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నల్లపాలెం గ్రామానికి చెందిన తురకా. నారాయణమ్మ పశువులను మేపడానికి రోజులాగే తాటిపర్తి చెరువులోకి వెళ్ళింది. అక్కడ ప్రమాదవశాత్తు జారి చెరువులో పడిపోయి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు. దీని పై మృతిరాలి భర్త సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హనీఫ్ తెలిపారు.

## చికెన్, ఎగ్ మేళాకు విశేష స్పందన

- చికెన్ మేళాను ప్రారంభించిన కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వీఆర్‌సీ మైదానంలో ఏర్పాటు చేసిన చికెన్, ఎగ్ మేళాకు విశేష స్పందన వచ్చింది చికెన్ మేళాను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు భారీగా విచ్చేసిన ప్రజలకు చికెన్, ఎగ్ వంటకాలు పంపిణీ చేశారు. ప్రజలందరితో కలిసి చికెన్ వంటకాలు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు ఆరగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చికెన్‌ను నిర్భయంగా తీసుకోవచ్చు.. ఎటువంటి అపోహలు నమ్మకండని తెలిపారు. జిల్లాలో ఎటువంటి బర్డ్ ఫ్లూ లేద న్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా కార్యాలయం నందు సేవలందిస్తున్న మహిళా అధికారులు, ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మిని స్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్, అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాతని, ఉద్యోగులను శుక్ర వారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఆరోగ్య శాఖ అధికారిగా నిజాయితీ కలిగిన మంచి అధికారిణిని డాక్టర్ సుజాత అని మహిళా దినోత్సవ సందర్భంగా సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఎపి హంస అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అన్నారు. డాక్టర్ సుజాత చేతుల మీదుగా ఆఫీసు నందు సేవలందిస్తున్న మహిళా అధికారులు, మహిళా ఉద్యోగులు అందర్నీ ఘనంగా సత్కరించి గుర్తింపు పొందిన సంఘముగా ఏపీ హంస ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. వైద్య మరియు ఆరోగ్య శాఖలో మహిళా అధికారులు ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా వారికి అండగా ఉండేందుకు ఏపీ హంస అసోసియేషన్ ఉంటుందని అన్నారు.